# సమర శంఖారావం

- నేటి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం షురూ
- వికారాబాద్ మండలం పెండ్లిమడుగు నుంచి ఎమ్మెల్యే ఆనంద్
- బొంరాస్‌పేట్ మండలం మదన్‌పల్లి నుంచి ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి
- రేపు కులకచర్ల మండలం నుంచి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి
- బషీరాబాద్ మండలం నుంచి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రచారం
- కొడంగల్ నియోజకవర్గ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డికి బీ-ఫామ్ అందజేత
- నేడు వికారాబాద్, పరిగి, తాండూరు అభ్యర్థులకు బీ-ఫామ్‌లను అందజేయనున్న సీఎం కేసీఆర్



వికారాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఇక జోరందుకోనున్నది. హుస్నాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల శంఖారావాన్ని పూరించడంతో నేటి నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించేందుకు జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల బీఆర్ఎస్ అభ్యర్థులు అంతా సిద్ధం చేసుకున్నారు. ఆదివారం కొడంగల్ నియోజకవర్గ అభ్యర్థిగా పట్నం నరేందర్‌రెడ్డికి బీ-ఫామ్‌ను సీఎం కేసీఆర్ అందజేయగా.. వికారాబాద్, పరిగి, తాండూరు నియోజకవర్గ అభ్యర్థులుగా ఆనంద్, మహేశ్‌రెడ్డి, రోహిత్‌రెడ్డిలకు నేడు బీ-ఫామ్‌లను అందజేయనున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలతో నియోజకవర్గమంతటా ఒక విడుత ప్రచారాన్ని పూర్తి చేసిన అభ్యర్థులు.. ప్రచారానికి ఇంకా 45 రోజులే గడువుండడంతో నేటి నుంచి క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయనున్నారు. అభ్యర్థులు బైక్ ర్యాలీలు, రోడ్ షోలు, సభలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారాలతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోనున్నారు. గులాబీ బాస్, సీఎం కేసీఆర్ కూడా అభ్యర్థులకు మద్దతుగా అన్ని నియోజకవర్గాల్లోనూ నవంబర్ మొదటి వారం లేదా రెండో వారంలో సభలు నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో రోడ్ షోలతో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొననున్నారు. ఏ నియోజకవర్గంలో ఎప్పుడు సభలు నిర్వహించనున్నారనే దానిపై కూడా బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం త్వరలోనే షెడ్యూల్‌ను ప్రకటించనుంది. వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గాల్లో నేటి నుంచి ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, పట్నం నరేందర్‌రెడ్డి ప్రచారాన్ని ప్రారంభించనుండగా, రేపటి నుంచి పరిగి, తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డి ప్రచారాన్ని షురూ చేయనున్నారు.

### నేటి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం షురూ

వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించి ఎమ్మెల్యే ఆనంద్ ఎన్నికల ప్రచారాన్ని వికారాబాద్ మండలం పెండ్లమడుగు గ్రామం నుంచి ప్రారంభించనున్నారు. మొదటి రోజు ప్రచారంలో భాగంగా పెండ్లిమడుగుతోపాటు నారాయణపూర్, పుల్‌మద్ది, ఎర్రవల్లి, అత్వెల్లి గ్రామాల్లో నేడు ఇంటింటికీ ప్రచారం చేయనున్నారు. కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించి సోమవారం బొంరాస్‌పేట్ మండలం మదన్‌పల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి.. మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి మరో నాలుగు గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నారు. పరిగి నియోజకవర్గంలో రేపు కులకచర్ల మండలస్థాయి సమావేశంతో ప్రచారాన్ని ప్రారంభించనున్న మహేశ్‌రెడ్డి, ఈ నెల 18న గండీడ్, 19న పూడూరు, 22న పరిగి, 25న దోమ మండల స్థాయి సమావేశాలను నిర్వహించనున్నారు. తదనంతరం ఊరూరా ప్రచారం చేయనున్నారు. మరోవైపు తాండూరు నియోజకవర్గానికి సంబంధించి రేపు బషీరాబాద్ మండల ఆత్మీయ సమ్మేళనంతో తన ప్రచారాన్ని ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.



బీ-ఫామ్ అందుకున్న అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు బీ-ఫామ్ అందజేత

### నేటి నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం

షాద్‌నగర్, అక్టోబర్ 15 : షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగింది. ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించకముందే నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పల్లెపల్లెనా గులాబీ జెండాలను ఎగురవేస్తూ తొమ్మిది ఏండ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రయోజనాలపై ప్రచారం చేస్తున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు పార్టీ బీ-ఫామ్ అందజేయడంతో స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మరోమారు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంజయ్యయాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అధికారికంగా సోమవారం నుంచి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని.. మొదటగా కేశంపేట మండలం భైర్‌ఖాన్‌పల్లి, మంగలిగూడ, అల్వాల, కోనాయపల్లి, కొత్తపేట గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటికీ ప్రచారం నిర్వహించనున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. సోమవారం నుంచి ప్రారంభమయ్యే ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో పేద ప్రజల అభివృద్ధికి దోహదపడేలా ఉందని.. మరోమారు పేదప్రజల పక్షాన సీఎం కేసీఆర్ నిలిచారని వారు అభిప్రాయపడ్డారు. రైతు బంధు, ఆసరా, కల్యాణలక్ష్మి పెంపుతో పాటు సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఆరోగ్య బీమా, ఆరోగ్యశ్రీ నిధుల పెంపు వంటి నిర్ణయాలు హర్షదాయకమన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15 : ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కొహెడ, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ఖానాపూర్ గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, కొహెడకు చెందిన హస్తం పార్టీ సీనియర్ నాయకులున్నారు. పార్టీలో చేరిన వారంతా అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశ్ పాల్గొన్నారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ నేత క్యామ మల్లేశ్. చిత్రంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



### పార్టీని బలోపేతం చేయాలి

- ప్రజలందరికీ అందుబాటులో పథకాలు
- ఎమ్మెల్యేలు కిషన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్
- గులాబీ గూటికి కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు

మాడ్గుల : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండలంలోని అన్నెబొయిన్‌పల్లి గ్రామానికి చెందిన 100 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో రూ.15 కోట్లతో బీటీ రోడ్లు వేస్తున్నామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గానికి 5 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దళితబంధు 1100ల కుటుంబాలకు మంజూరయ్యాయన్నారు. మండలానికి స్త్రీ నిధి కింద రూ.30కోట్లు మహిళలకు అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి సాగు నీరు అందిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో సెంచరీ కొట్టడం ఖాయమన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ కింద తండాలలో బీటీ రోడ్ల కోసం రూ.100 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మండలంలోని ఇండ్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి కింద రూ.3 లక్షల చొప్పున 600 మందికి ప్రొసీడింగ్‌లు వారంలో అందజేస్తామన్నారు. రైతులకు ప్రభుత్వం 24 గంటల కరెంట్, రైతు బంధు అందిస్తున్నదన్నారు. మండలంలో అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు, రోడ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదన్నారు. ప్రతిపక్ష పార్టీలు రాజకీయ లబ్ధి కోసమే ఆరాటపడుతున్నాయని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేశ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



మాడ్గుల : బీజేపీ శ్రేణులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## రూ.48,68,890 సీజ్

### ఎస్పీ కోటిరెడ్డి



వికారాబాద్, అక్టోబర్ 15 : శాసనసభ ఎన్నికల సందర్భంగా వికారాబాద్ జిల్లాలో ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి రూ.48,68,890 సీజ్ చేసినట్లు ఎస్పీ కోటిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 71 లిక్కర్ కేసులు నమోదైనట్లు చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 56 బైండోవర్ కేసులు నమోదు చేసి, 149 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-320501

★ Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901 NT-317971-All

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899. NT-320252-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962